GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 సంచిక : 233 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ మంగళవారం : ఏప్రిల్ 09-2024 పేజీలు : 3

పాఠకులకు, విక్రేతలకు,బంధుమిత్రులకు,
మరియు శ్రేయోభిలాషులకు
ఉగాది శుభాకాంక్షలు
ఉగాది సందర్భంగానేడు (మంగళవారం)
టీ మీడియా కార్యాలయం కు సెలవు
పత్రిక పునఃదర్శనం గురువారం

MEDIA
epaper:tmedia.net.in
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
టీ మీడియా కుటుంబ సభ్యులు

# మళ్లీ టీఆర్ఎస్‌గా బీఆర్ఎస్..

## పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు కేసీఆర్ నిర్ణయం?




**టి మీడియా, ఏప్రిల్ 8,హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కేసీఆర్ ఏప్రిల్ 27, 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో పార్టీని ఏర్పాటు చేశారు. రాష్ట్రసాధన కోసం గులాబీ పార్టీ ఎన్నో ఉద్యమాలు చేసి ప్రజలకు చేరువైంది. దాదాపు 12 ఏళ్ల పాటు తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ తన కనుసన్నల్లో నడిపించారు. ఉద్యమనికి జాతీయస్థాయిలో వివిధ పార్టీల మద్దతు కూడగట్టి కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా వ్యవహరించి విజయవంతం అయ్యారు. తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కూడా రాజకీయాలను శాసించే స్థాయిలో నిలిచింది. 2014, 2018 ఎన్నికల్లో అధికార పగ్గాలు చేపట్టింది. ఉద్యమనేతగా ఉన్న కేసీఆర్ ప్రభుత్వ అధినేతగా.. పాలనలో తన మార్క్ వేసుకున్నారు. 2024 ఎన్నికల్లో దృష్టిలో ఉంచుకొని జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలన్న లక్ష్యంగా 2021 నుంచి జాతీయ రాజకీయాల్లో తన మార్క్ వేసుకోవాలని వివిధ రాష్ట్రాల్లో బీఆర్ఎస్ నేతలను సిద్ధం చేశారు. మహారాష్ట్ర, ఒడిస్సా వంటి రాష్ట్రాల్లో భారీ మద్దతు దక్కడంతో.. తన ప్రణాళికను జాతీయ రాజకీయాల్లో అమలు చేసే ప్రయత్నాలు మొదలుపెట్టారు గులాబీ బాస్. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమితి పేరును 5 అక్టోబర్ 2022వ సంవత్సరంలో భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు.పార్టీ పేరు మార్పు తర్వాత మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించడంతో బీఆర్ఎస్ తొలివిజయంగా నమోదు చేసుకుంది. మరో ఏడాది లోపలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఊహించని విధంగా ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. ఈ ప్రభావంతో పొరుగు రాష్ట్రాల్లో విస్తరణపై కేసీఆర్ ప్రస్తుతం ఆసక్తి చూపడం లేదు. ఇటీవల జరిగిన కరీంనగర్ సభలో కూడా కేసీఆర్ ఇదే అంశాన్ని ప్రస్తావించారు. కానీ పార్టీ నేతలు మాత్రం తమకి బీఆర్ఎస్ పేరు కలిసి రాలేదని.. పార్టీ పేరును తిరిగి తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చాలని డిమాండ్ చేయడం మొదలుపెట్టారు. పార్లమెంట్ సన్నాహక సమావేశాల్లో ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చ జరిగింది.

పార్టీ పేరు మార్పు వ్యవహారం న్యాయపరంగా అధిగమించే అంశాలను పార్టీ పరిశీలిస్తున్న చర్చ జరుగుతుంది. ఈ నెల 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించే అవకాశం ఉండడంతో%ూ% ఆరోజు నాటికి పార్టీ పేరు మార్పుపై అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్న ప్రచారం గులాబీ నేతల్లోనే జరుగుతోంది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ పేరు మార్పుపై తన అభిప్రాయాన్ని మరోసారి స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర సమితిగా కలిసి వచ్చిన పేరును మళ్లీ గులాబీ పార్టీ మార్చుకున్నట్లయితే రాబోయే రోజుల్లో పార్టీకి లబ్ధి చేకూరుతుందన్న అభిప్రాయాన్ని నేతలు వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ పేరే ఇబ్బందికరంగా ఉన్నట్లయితే అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలు కూడా వచ్చేవి కాదన్న వాదన కూడా వినిపిస్తోంది. అధినేత ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అన్న దానిపై నేతల్లో ఆసక్తిగా ఉంది.

## • టీడీపీ కార్యాలయానికి నిప్పు

**టీ మీడియా, ఏప్రిల్ 8,క్రోసూరు:**

ఎన్నికల వేళ.. పల్నాడులో ఫ్యాక్షన్ పడగ విప్పింది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ మంటలు రాజుకున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు తన ప్రజాగళంతో ప్రశాంతంగా ఉన్న సమయంలో నంబూరు శంక్రరావు చిచ్చుపెట్టారని.. నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన టీడీపీ, నీచ రాజకీయాలు చేయదన్నారు. నిందితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### ఉదయం ప్రశాంతం...రాత్రికే సెగ

ఈ ఎన్నికల్లో అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు పాటు పడాలని ప్రజలను కోరుతూ ఆదివారం ఉదయం నరసరావుపేటలో పల్నాడు కలెక్టర్ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.. ఇక సోమవారం మధ్యాహ్నం 4 గంటలకు సీఎం జగన్ బస్సు యాత్ర వినుకొండకు చేరుతోంది. ఇక్కడ శాంతి భద్రతల ఏర్పాట్లుపై పోలీసులు బిజీ బిజీగా ఉన్న తరుణంలో క్రోసూరులో టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని గుర్తుతెలియని దుండగలు దహనం చేయటంతో%ూ% పల్నాడు పోలీసులు ఉలిక్కి పడ్డారు. పరిస్థితిని దారిలోకి తెచ్చేందుకు సతమతమవుతున్నారు. మరో పక్కన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పల్నాడులో వైసీపీపై నిప్పులు చెరుగుతున్నాయి.

# పల్నాడులో ఫ్యాక్షన్ పడగ..

పల్నాడులో యుద్ధ భేరీ మోగించిన కొన్ని గంటల్లోనే ప్రత్యర్థి వర్గాలు తమ సెగను చూపించాయి.పల్నాడు జిల్లా క్రోసూరులో టీడీపీ కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి నిప్పుపెట్టారు. పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో క్రోసూరు ప్రజలు భయంతో భీతిల్లిపోయారు. ఈ ఘటన సమాచారంతో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు.పదిరోజుల కిందట మన్నెం భూషయ్య కాంప్లెక్స్‌లో పార్టీ ఆఫీసును ప్రారంభించారు టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్. సభలు, సమావేశాలకు నిర్వహించేందుకు అనుకూలంగా తాటాకులతో కూడిన పందిరి ఏర్పాటు చేశారు. సమీపంలోని అగ్నిమాపక కేంద్రం ఉన్నా మంటలు ఆర్పడానికి సిబ్బంది ఆలస్యంగా వచ్చారని టీడీపీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇక పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఘటనాస్థలిలో పికెట్ ఏర్పాటు చేశారు.



### టీడీపీ ఆందోళన

క్రోసూరు నాలుగు రోడ్ల జంక్షన్ వద్దకు టీడీపీ, జనసేన నేతలు చేరుకున్నారు. టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థితిలో తెలుగుదేశం కార్యకర్తల ఆందోళనతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం సభసక్సెస్ కావడంతో ఓర్వలేక ప్రత్యర్థి పార్టీ నేతలే ఈ అకృత్యానికి పాల్పడినట్టు టీడీపీ శ్రేణులు ఆరోపించాయి. ఈ ఘటనపై టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ మండిపడ్డారు. ప్రజాగళం సభకు వచ్చిన స్పందన చూసి ఓర్వలేక దుశ్చర్యకు పాల్పడినట్టు ఆరోపించారు. వైసీపీ మూకలు దాడికి పాల్పడ్డారని, పెట్రోల్ పోసి నిప్పు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఇది ఫ్యాక్షన్ రగడేనా?

ప్రధాన రాజకీయ పక్షాలు వైసీపీ, టీడీపీ అగ్రనేతలు ఎన్నికల ప్రచారంలో నిమగ్నయ్యారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు శనివారం సత్తెనపల్లిలో ప్రజాగళం సభలో పాల్గొన్నారు. మంత్రి అంబటి రాంబాబుపై నిప్పులు చెరిగారు. ఈ సభలో టీడీపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అంతే కాదు ఎమ్మెల్సీ జంగాకృష్ణ మూర్తి టీడీపీలో చేరారు. ఇక ఎన్నికల కార్యాచరణకు చంద్రబాబు దశ దిశ నిర్ధేశానికి ఆదివారం సత్తెనపల్లిలోనే మకాం వేశారు.

ఆదివారం ఉదయం మాచర్ల, గురజాల, వినుకొండ, సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గ నేతలతో సమావేశం అయ్యారు. ఎట్టి పరిస్థితిలోనూ పల్నాడులో పసుపు జెండా ఎగరాలని, పూర్వ వైభవం సాధించాలని టీడీపీ నేతలకు హిత బోధ చేశారు. అంతర్గత కుమ్ములాటలను పక్కన పెట్టాలని, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలతో సాన్నిహిత్యం పాటించాలని, సమన్వయంగా వ్యవహరించాలని చంద్రబాబు క్లాస్ పీకారు.

# పేదల హక్కులను కాంగ్రెస్ హరించింది

## గత పదేళ్లలో దేశం దూసుకుపోతుంది

## మావోయిస్టుల కంచుకోట లోప్రధాని నరేంద్ర మోదీ

**టి మీడియా, ఏప్రిల్ 8,బస్తర్ :**

మావోయిస్టుల కంచుకోట బస్తరలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ప్రధాని నరేంద్ర మోదీ. చత్తీస్‌గడ్‌లో గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొమ్మును లూటీ చేసిందని ఆరోపించారు మోదీ. తాను అవినీతిపై యుద్ధం ప్రకటిస్తే విపక్షాలు మోదీ గ్యారంటీలపై విషం చిమ్ముతున్నాయని మండిపడ్డారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా అవినీతిని అంతం చేస్తానని అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో జరిగిన విజయ్ సంకల్ప్ శంఖనాద్ మహారాలీలో ప్రసంగించిన ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. పేదల గురించి కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ నేతలు పేదల హక్కులను లాక్కున్నారని ఆరోపించారు. పేదలకు హక్కులు కల్పించి సగౌర్వంగా జీవించేలా చేశామన్నారు. ప్రస్తుతం దేశం మొత్తం మరోసారి మోదీ సర్కార్ అంటున్నారు. దేశంలోని ప్రతి పేదవాడికి నేను అండగా ఉంటానని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు.బీజేపీ ప్రభుత్వం పేదల కోసం ఒక్కొక్కటిగా పథకాలు తీసుకువచ్చి వారి హక్కులను కల్పించిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రభుత్వం చేస్తున్న ఈ కృషి ఫలితంగానే దేశంలో 25 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారన్నారు. పేదవారి ప్రతి ఆందోళనను తొలగించే వరకు విశ్రమించనని నిర్ణయించుకున్నానని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రారంభించామన్నారు. ఆయుష్మాన్ పథకం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని గుర్తు చేశారు.దశాబ్దాల తర్వాత దేశం సుస్థిరమైన, బలమైన బీజేపీ ప్రభుత్వాన్ని చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పేదల సంక్షేమమే మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. స్వాతంత్ర్యానంతరం పేదల అవసరాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు దశాబ్దాలుగా పట్టించుకోలేదు. కాంగ్రెస్ ఎప్పుడూ పేదల గురించి పట్టించుకోలేదు, వారి సమస్యలను అర్థం చేసుకోలేదు. కాంగ్రెస్ కుటుంబంలోని ధనవంతులకు ద్రవ్యోల్బణం అంటే అర్థం కాలేదన్నార ప్రధాని మోదీ. పేదలకు ఉచితంగా రేషన్, వ్యాక్సిన్ ఇచ్చామని ప్రధాని మోదీ అన్నారు. కరోనా కాలాన్ని ప్రస్తావిస్తూ, ప్రధాని మాట్లాడుతూ, కరోనా సమయంలో ప్రజలు భారతదేశం ఎలా మనుగడ సాగిస్తుందని చెప్పేవారు? కాంగ్రెస్ హయాంలో దేశంలో వ్యాక్సిన్ రావడానికి దశాబ్దాలు పట్టేది. భారత దేశంలోని ప్రతి పేదవాడికి అండగా ఉంటానని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. పేదలకు ఉచితంగా వ్యాక్సిన్, ఉచితంగా రేషన్ ఇచ్చామని గుర్తు చేశారు.2014కి ముందు లక్షల కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగాయని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఢిల్లీ నుంచి ఒక్క రూపాయి వస్తే, అదీ గ్రామాలకు 15 పైసలు మాత్రమే వచ్చేవి. మిగిలిన 85 పైసలను కాంగ్రెస్ వారే కొల్లగొట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ దోచుకునే ఈ వ్యవస్థను ఆపానని స్పష్టం చేశారు మోదీ. అవినీతిపరుల నల్లధనాన్ని అడ్డుకున్నానని, . బీజేపీ ప్రభుత్వం తన పదేళ్లలో రూ.34 లక్షల కోట్లను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు పంపించినట్లు ప్రధాని మోదీ తెలిపారు.



## శ్రీ క్రోధినామ సంవత్సరం 2024-2025

ఆదాయ - వ్యయ - రాజపూజ్యం - అవమానం

| రాశి | ఆదాయం | వ్యయం | రాజ పూజ్యం | అవమానం |
|---|---|---|---|---|
| మేషరాశి | 08 | 14 | 04 | 03 |
| వృషభ రాశి | 02 | 08 | 07 | 03 |
| మిధునరాశి | 05 | 05 | 03 | 06 |
| కర్కాటకరాశి | 14 | 02 | 06 | 06 |
| సింహరాశి | 02 | 14 | 02 | 02 |
| కన్యారాశి | 05 | 05 | 05 | 02 |
| తులారాశి | 02 | 08 | 01 | 05 |
| వృశ్చికరాశి | 08 | 14 | 04 | 05 |
| ధనుస్సు రాశి | 11 | 05 | 07 | 05 |
| మకరరాశి | 14 | 14 | 03 | 01 |
| కుంభరాశి | 14 | 14 | 06 | 01 |
| మీనరాశి | 11 | 05 | 02 | 04 |

# సీఎం రేవంత్ ఉగాది శుభాకాంక్షలు

**టీ మీడియా, ఏప్రిల్ 8,హైదరాబాద్ :**

రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రేపటి నుంచి శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని, ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, రైతుల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.



# తెలుగు ప్రజలకు ఉగాధి శుభాకాంక్షలు

## డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క

**టీ మీడియా, ఏప్రిల్ 8, హైదరాబాద్ :**

రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికి క్రోధినామ సంవత్సరాది సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలన్నారు. ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు తేవాలని, కష్టాలు, నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండుగ నాంధి కావాలని ఆకాంక్షించారు. 'షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది.. తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ, కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు, ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు, తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీల వల్ల లబ్ధి పొందుతున్న ప్రజల జీవితాల్లో ఆనందాలు నిండాలన్నారు. ఈ క్రోధి నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలి' అని అభిలాషించారు. ఈ క్రోధినామ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని, పంటలు బాగా పండాలని, రైతులు బాగుండాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేసినందున నిరుద్యోగులకు ఈ ఏడాది ఉద్యోగ నామ సంవత్సరం కావాలన్నారు



## బీజేపీకి మరో షాక్..కాంగ్రెస్‌లోకి మాజీ కేంద్ర మంత్రి

**టీ మీడియా, ఏప్రిల్ 8,హైదరాబాద్ :**



హర్యానాలో కమల దళానికి షాక్ తగిలింది. ఆ రాష్ట్రానికి చెందిన సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి బీరేందర్ సింగ్ ఇవాళ బీజేపీ పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వెల్లడించారు. ఆయన కుమారుడు బ్రిజేంద్ర సింగ్ గత నెలలో బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. హిస్సార్ ఎంపీ అయిన బ్రిజేంద్ర సింగ్..రాజకీయ వత్తిళ్ల వల్ల ఆ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. బీరేందర్ 2020లో ఎగువ సభ నుంచి రిజైన్ చేశారు. బ్రిజేంద్ర తన ఐఏఎస్ పదవికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత ఆయన హిస్సార్ ఎంపీగా గెలిచారు.

## ప్రధాని మోడీపై కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు

**టీ మీడియా, ఏప్రిల్ 8,హైదరాబాద్ :**



ప్రధాని మోడీపై ఎన్నికల సంఘం వద్ద కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో.. ముస్లిం లీగ్ తరహాలో ఉన్నట్లు ఇటీవల ప్రధాని మోడీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 6వ తేదీన అజ్మీర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన ఈ కామెంట్ చేశారు. ఆ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తప్పుపట్టింది. కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఓ అబద్ధాల పుట్ట అని, భారత్‌ను ముక్కలుగా చేసేందుకు కుట్ర జరుగుతోందన్నారు. ప్రధాని మోడీ వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. బీజేపీ భావజాలవాదులు గతంలో బ్రిటీష్, ముస్లిం లీగ్‌కు సపోర్టు ఇచ్చారని, స్వతంత్ర్య ఉద్యమం వేళ భారతీయులకు వ్యతిరేకంగా వాళ్లు ప్రవర్తించినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. మోడీ-షాకు చెందిన రాజకీయ పూర్వీకులు బ్రిటీషర్లు, ముస్లిం లీగ్‌కు మద్దతు ఇచ్చినట్లు ఆరోపించారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ న్యాయ పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం లీగ్ వ్యవహార శైలిని బీజేపీ ప్రవర్తిస్తున్నట్లు ఖర్గే తెలిపారు.

## కాశిలో మొక్కు తీర్చుకున్న జనుపల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు


**టీ మీడియా, ఏప్రిల్ 8, వనపర్తి బ్యూరో :**



పెబ్బేరు మండలం జనుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుపల్లి మహేశ్వర్ రెడ్డి,సాయి రెడ్డి, కృష్ణ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కి మంచి క్యాబినెట్ హెూదా వస్తే కాశీకి పోయి. కాలభైరవ స్వామి ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన విశ్వేశ్వర లింగం స్వామి, అమ్మవారిని,దర్శించుకుని వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు, ఏఐపిసి కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్యా రెడ్డి మంచి స్థితిలో ఉండి ప్రజలకు సేవ చేయాలని ప్రజలందరి ఆశీస్సులు పొందాలని,డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కి క్యాబినెట్ ర్యాంకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా బాధితులు తీసుకున్నందుకు కాశీకి పోయి దేవదర్శనం చేసుకుని అందరు బాగుండాలని ఆకాంక్షించడం జరిగింది.

## రంజాన్ తోఫా అందజేసినఎంఐఎం మండల అధ్యక్షుడు అఫ్రోజ్

**టీ మీడియా, ఏప్రిల్ 8, వనపర్తి బ్యూరో :**



పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా గ్రామంలో నివాసం ఉంటున్న కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం జరిగింది. రంజాన్ మాసంలో సేవ చేయడమే దైవ ప్రార్థనకు అసలైన నిదర్శనం ,సేవ చేయడం ద్వారా నే ఆ అల్లా ఆశీస్సులు లభిస్తాయని ఎండి అఫ్రోజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడం మైనారిటీ నాయకులు నసిరోద్దీన్ ,ఎం.డి సోహెల్, రాంపూర్ యువ నాయకులు ఆమీన్ పాషా,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు సాయిబాబా మందిర వార్షికోత్సవ ఆహ్వానం అందజేత

**టీ మీడియా,ఏప్రిల్ 8, రామగుండం :**



శ్రీ షిర్డి సాయిబాబా మందిర 28 వ వార్షికోత్సవ ఆయోధ్య శ్రీ రామ మహాయాగంలో13 న జరిగే కార్యక్రమం లో ముఖ్య అతిధి గా పాల్గొనాలని,రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని అహ్వానించడం జరిగింది. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలొ కలసి ఆహ్వానం అందజేశారు.ఈ కార్యక్రమంలొ మందిర కమిటీ అధ్యక్షులు కన్నూరి సతీష్ కుమార్,ప్రధాన కార్యదర్శి కలవేన మల్లేష్, సినీయర్ నాయకులు బి.బుగ్గరాములు గౌడ్, కె.కె.స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ బెట్టింగ్.. ముఠా అరెస్ట్

**టీ మీడియా, ఏప్రిల్ 8,హైదరాబాద్ :**



ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బు స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. రాజేంద్రనగర్, ఎస్‌ఓటీ ఆర్‌సీపురం పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి గ్యాంగ్ ను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 18 లక్షల 50 వేల రూపాయల నగదు, బ్యాంకు ఖాతాలో ఉన్న 18 లక్షల 34 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.37,84,918 స్వాధీనం చేసుకున్నారు.ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ రూపొందించి.. ఆ యాప్ తో హైదరాబాద్ కేంద్రంగా ఆన్ లైన్ బెట్టింగ్ నిర్వహిస్తోంది ఈ ముఠా. కాగా, గ్యాంగ్ సభ్యులు రామకృష్ణగౌడ్, ఉపేందర్ గౌడ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిపై ఏమైనా కేసులు ఉన్నాయా అన్న వివరాలపై విచారణ జరుపుతున్నారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## పుర కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**టీ మీడియా, ఏప్రిల్ 8, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం కమిషనర్,డైరెక్టర్ హైదరాబాద్ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో త్రాగునీటి సరఫరా లో ఏమైనా ఇబ్బందులు,లీకేజీలు,సమస్యలు ఉన్న కానీ క్యాతనపల్లి మున్సిపాలిటీ నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది.కావున పట్టణ ప్రజలు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించ వలసిందిగా చైర్ పర్సన్ కోరారు ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ఈ.వసంత్ 8309960731, వర్క్ ఇన్స్పెక్టర్ ఈ.రాజశేఖర్ 8074138866,వాటర్ సప్లై సూపర్వైజర్ బంటు నారాయణ 9391640311.

## బీజేపీ,బీఆర్ఎస్ ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి

- ఏఐవైఎఫ్రాష్ట్ర ప్రధాన కార్యదర్శికె.ధర్మేంద్ర

**టీ మీడియా,ఏప్రిల్ 8,గోదావరిఖని :**




త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో యువతను,విద్యార్థులను మోసం చేసిన బీజేపీ, బీఆర్ఎస్ ను ఓడిద్దామని, బీజేపీ,బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని,బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర పిలుపునిచ్చారు.పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సమావేశం గోదావరిఖని లోని భాస్కర్ రావు భవన్ లో జిల్లా అధ్యక్షుడు మానస్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర మాట్లాడుతూ...పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓట్ల కోసం బీజేపీ మతోన్మాద ఆటను తీవ్రతరం చేస్తోందని, మత విద్వేషాలు రెచ్చగొట్టి మూడవ సారి అధికారంలోకి వచ్చేందుకు పావులు కదుపుతోందన్నారు. 'వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లిస్తే రాజ్యాంగాన్ని హిందువులకు అనుకూలంగా మార్చేస్తాం' అంటూ మతాల మధ్య చిచ్చురేపే ప్రకటనలను బీజేపీ నాయకులు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి మానస్ కుమార్, మార్కపూరి సూర్య,రాష్ట్ర సమితి సభ్యులు తాళ్లపల్లి సురేందర్,జిల్లా సమితి సభ్యులు ఆసాల నవీన్, సాదుల శివ,దుర్గం విజయ్ కుమార్,గోషిక పవన్, ప్రీతమ్,రానవేణి సుధీర్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు మోటార్ల దొంగను పట్టుకున్న పోలీసులు.

**టీ మీడియా ఏప్రిల్ 8, ఓదెల:**

పెద్దపల్లి జిల్లాఓదెలమండలం,నిందితుని వివరాలుగోపు సంపత్ ( 50 )స కొత్తపల్లి మీర్జం పేట,నిందితుని దగ్గర స్వాదినం చేసుకున్న వస్తువులు 20 కరెంటు మోటార్లు,టీవీఎస్ ఎక్సెల్ద్విచక్రవాహనంలు స్వాధీనం చేసుకోన్నారు. పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో గల గుంపుల వాగు పై ఉన్న వంతెన సమీపంలో వాహనాల తనిఖీ చేస్తుండగా ఒక ఎక్సెల్ బండి పై ఒక మగ వ్యక్తి అనుమానంగా తన వాహనాన్ని ఆపి మరల వెనుకకు తిప్పి పారిపోవుటకు ప్రయత్నం చేయగా పోలీస్ వారు వెంబడించి పట్టుకున్నారు అతను గత రెండు నెలల నుంచి సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్, పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలలో లో కాలువ లో వాగులో రైతులు వ్యవసాయాన్ని పంటల సాగునీరు కోసం పెట్టిన మోటార్లను రాత్రి సమయం లో దొంగతనం చేసి తన ఎక్సెల్ బండి పై తీసుకెళ్లి గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముకుంటాను, నిందితునిపై కాల్వ శ్రీరాంపురం పోలీస్ స్టేషన్ లో సస్పెక్ట్ షీట్ కలదు మరియు గతంలో కూడా పలు నేరాలకు పాల్పడి జైలుకు వెళ్ళినాడు కానీ తన ప్రవర్తనలో ఏం మార్పు రాకుండా మరల అదేవిధంగా దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు అని పెద్దపెల్లి ఏసీపీ కృష్ణా సార్, తెలిపినారు, ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సిఐ జి సుబ్బారెడ్డి సార్ , పోత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి సార్ , కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్ సార్, సుల్తానాబాద్ ఎస్సై శ్రవణ్ కుమార్ సార్ పాల్గొన్నారు,ఇట్టి దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బంది ఏఎస్ఐ తిరుపతి, ఏఎస్ఐ రత్నాకర్,హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ రాజేందర్ శ్రీనాథ్ శ్రవణ్ లను అభినందించారు.

### అవ్వాతాతలు పింఛన్ల కోసం

# అవస్థలు పడకూడదు

### చంద్రబాబుకు ఓటు వేస్తే.. పులి నోట్లో తలపెట్టినట్టే

### బస్సు యాత్ర లో సిఎం జగన్

**టి మీడియా, ఏప్రిల్ 8,పల్నాడు :**




సిఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 11వ రోజు సోమవారం పల్నాడు జిల్లాలో కొనసాగుతోంది. వెంకటాచలంపల్లిలో సామాజిక పింఛన్ లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ముఖాముఖిగా మాట్లాడారు.అప్పట్లో పెన్షన్ ఎంత వచ్చేది %ాా% గత ప్రభుత్వంలో పెన్షన్ ఎంతమందికి వచ్చేది %ాా% అవ్వాతాతలు ఆలోచించాలని సిఎం జగన్ కోరారు. గత ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకు 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ వచ్చేదని చెప్పారు. ఇప్పుడు వైసిపి ప్రభుత్వంలో పింఛన్ల విషయంలో వచ్చిన మార్పును గమనించాలన్నారు. అవ్వాతాతలు పెన్షన్ కోసం అవస్థలు పడకూడదనేది తన కోరిక అని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి అన్నారు. వాలంటీర్లతో నేరుగా అవ్వాతాతల ఇంటికే పెన్షన్ పంపించామని, 56 నెలలుగా ప్రభుత్వం 1వ తేదీ ఉదయమే పెన్షన్ అందించిందని తెలిపారు. గత ప్రభుత్వం అరకొరగా పెన్షన్ ఇస్తూ ఉంటే దానిని మార్పు చేశామని అన్నారు. అర్హత ఉంటే చాలు ప్రతీ ఒక్కరికీ పెన్షన్ అందించామన్నారు. నేడు రాష్ట్రంలో 66 లక్షల మందికి పైగాపెన్షన్ అందిస్తున్నామన్నారు. రూ.3 వేల వరకూ పెన్షన్ పెంచుకుంటూ వచ్చామన్నారు. 14 ఏళ్లు సిఎంగా చేశానని చంద్రబాబు చెబుతుంటారు%ాా% ఏ రోజైనా చంద్రబాబు అవ్వాతాతల గురించి ఆలోచన చేశారా ? అని ప్రశ్నించారు. రాజకీయాలు ఇప్పుడు పాతాళానికి వెళ్లిపోయాయని, విలువలు, విశ్వసనీయత లేని రాజకీయాలు వచ్చేశాయని చెప్పారు. వీటిని మార్చేందుకు తాను అడుగులు ముందుకు వేస్తున్నానన్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టో అది ఇస్తాం, ఇది ఇస్తాం అని చెప్పారు కానీ ఎన్నికల తర్వాత ఆ మేనిఫెస్టో చెత్తబుట్టలో పడేశారని జగన్ విమర్శించారు. చంద్రబాబు, వారి కూటమిలా నోటికొచ్చిన అబద్ధాలు తాను చెప్పలేనన్నారు. తాను ఏదైనా చెబితే చేసి చూపిస్తానన్నారు. జనాభా ప్రకారం అత్యధిక పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం మనదేనని సిఎం తెలిపారు. రూ.3 వేల ఇస్తున్న రాష్ట్రం దేశంలోనే ఎక్కడా లేదని చెప్పారు. నెలకు రూ. రెండు వేల కోట్లు పెన్షన్లకే ఇస్తున్నామని అన్నారు. 58 నెలలుగా పెన్షన్ల కోసం రూ.90 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. పేదలకు మంచి చేసే విషయంలో జగన్‌తో పోటీపడే వారు దేశంలోనే లేరు అని అన్నారు. 2014లో చంద్రబాబు హామీలిచ్చి మోసం చేశారని ధ్వజమెత్తారు. మోసం చేసేవారిని నమ్మొద్దని కోరుతున్నానన్నారు. చంద్రబాబు హామీల ఖర్చు రూ.లక్షా 40 వేల కోట్లు దాటిపోతున్నాయని, అందరినీ మోసం చేసేందుకే ఇలాంటి హామీలు ఇస్తున్నారు అని అన్నారు. నని సిఎం జగన్ ఎద్దేవా చేశారు.

## ధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

- మలిదశ ఉద్యమకారుడు దేవన్న నాయుడు

**టీ మీడియా, ఏప్రిల్ 8, వనపర్తి బ్యూరో :**



ఉగాది అంటేనే తెలుగు ప్రజల పండగ ఈ పండగ నుంచి తెలుగు కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. అని సోమవారం కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు ఓ ప్రకటన ద్వారా విలేకరులకు తెలిపారు. ఈ ఉగాది పండుగను ప్రతి సంవత్సరం మార్చి చివరి వారంలో లేదా ఏప్రిల్ మొదటి వారంలో వచ్చే చైత్ర శుద్ధ పాడ్యమి రోజున జరుపుకుంటారు. అంతేకాకుండా పంచాంగం లో భాగంగా కొత్త సంవత్సరంలో గ్రహాల స్థితులు రాశి ఫలాలు కూడా తెలుసుకుంటారు. అలాగే ఉగాది రోజున హిందువులంతా ఎంతో ప్రాముఖ్యత కలిగిన పిండివంటలతో పాటు ఉగాది పచ్చడిని ఆహారంగా తీసుకుంటూ ఉంటారు. షడ్రచుల సమ్మేళనాలను కలిగి ఉన్న ఈ ఉగాది పచ్చడి జీవితంలో కలిగే అన్ని అనుభవాలను సూచిస్తుంది. అంతేకాకుండా మరికొన్ని చోట్ల రైతులంతా పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గ్రామాల్లో ఈ పండగ రోజున గడపగడప తోరణాలతో కళకళలాడుతూ ఉంటుంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన పండుగను ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో సుఖసంతోషాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఇష్టమైన వారికి ఈ క్రోధనామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ఉగాది శుభాకాంక్షలు

- వాల్మీకిరాష్ట్ర కార్యదర్శి, జయరాం

**టీ మీడియా, ఏప్రిల్ 8, మహానంది:**



మండల ప్రజలకు రాష్ట్ర వాల్మీకి సంఘం కార్యదర్శి గాజుల పల్లె జయరాం ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నేటి నుంచి శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని, ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, రైతుల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని అభిలషించారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర వాల్మీకి సంఘం కార్యదర్శి గాజులపల్లె జయరాం పిలుపునిచ్చారు.

## 15 నుండి 23వ తేదీ వరకు వస్త్రాల ఈ-వేలం

**టీ మీడియా, ఏప్రిల్ 8, తిరుమల :**




శ్రీవారి ఆలయంతోపాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన వస్త్రాలను ఏప్రిల్ 15 నుండి 23వ తేదీ వరకు ఈ - వేలం వేయనున్నారు. కొత్తవి, ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్న వస్త్రాలు 335 (23541 నుండి 23552) లాట్లు ఉన్నాయి. ఇందులో ఆర్ట్ సిల్క్ ధోతీలు, ఉత్తరీయాలు, టర్కీ టవళ్లు, లుంగీలు, దుపట్టాలు, శాలువలు, బెడ్ షీట్లు, నాప్ కిన్స్, హ్యాండ్ కర్చీఫ్‌లు, పంజాబి డ్రెస్ మెటీరియల్స్, జంకాళాలు, కార్పెట్లు ఉన్నాయి.ఇతర వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో గానీ, టీటీడీ వెబ్‌సైట్ సంప్రదించగలరు.









## మీటింగ్ లా పేరు తో అంగన్వాడీ టీచర్ డుమ్మా

- అంగన్వాడీ లు నడిపేది ఆయమ్మలే
- అంగన్వాడీ టీచర్ చెప్పిందే ఆయమ్మలు చేయాలి

**టీ మీడియా ఏప్రిల్ 08 చిన్నంబావి:**



మండలం లోని పలు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను ఇష్ట రీతి లో నిర్వహిస్తున్నారు.కొన్ని సెంటర్ లకు వెళ్తే ఆయమ్మ లు మాత్రమే కనిపిస్తారు.అంగన్వాడీ టీచర్ లు మాత్రం మీటింగ్ లా పేరు తో పై అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండ అంగన్వాడీ కేంద్రాలకు డుమ్మా కొట్టి వారి వ్యక్తి గత పనులు చేసుకుంటున్నారు.బెక్కెం గ్రామం లోని నెలబిల్క్ సెంటర్ లో మాత్రం వారం లో రెండు,మూడు, రోజులు ఆయమ్మ,మాత్రమే నిర్వహిస్తారు.టీచర్ మాత్రం విధులకు హాజరు కాదు,పత్రిక విలేకరులు వెళ్లి సెంటర్ నిర్వహిస్తున్న ఆయమ్మ ను నిర్వాహకురాలు గురించి వివరణ అడగగా టీచర్ మీటింగ్ కు వెళ్ళింది అని చెప్పారు.పిల్లాల తల్లిదండ్రులు పిల్లలను సెంటర్ కు పంపాలంటే నిరాకరిస్తున్నారు.టీచర్ లేని సమయం లో పిల్లలకు ఏమైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వాపోతున్నారు.ఈ విషయం పై ఐసీడీఎస్ సూపర్వైజర్ అధికారిని ఆసియా బేగం,ను పత్రిక విలేకరులు వివరణ కోరగా మండలం లో రెండు సెంటర్ లకు చెందిన టీచర్ లు మాత్రం లీవ్ లో వున్నారు.వారు తప్ప మిగతా అందరూ టీచర్ లు సెంటర్ లా లోనే ఉన్నారని చెప్పారు.నేలబిల్క్ సెంటర్ గురించి తెలుపగా విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**టీ మీడియా, ఏప్రిల్ 8, వనపర్తి బ్యూరో :**




శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని. ప్రజల ఆకాంక్షలను నెరవేరాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో వనపర్తి జిల్లా అన్ని రంగాలలో మెరుగైన అభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మన సాంస్కృతి సాంప్రదాయాలు చాటి చెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వనపర్తి జిల్లా ముస్లిం సోదరులకు వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మనిషిలోని చెడు భావాన్ని అధర్మాన్ని ద్వేషాన్ని రూపుమాపు మా పుత్తు మానవాళికి హితాన్ని బోధించే గొప్ప పండుగ రంజాన్ అని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఆనందంతో సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆకాంక్షించారు.

## రూ.29.18 లక్షలు కరువు బత్యం విడుదల

**టీ మీడియా, ఏప్రిల్ 8, మహానంది:**



దేవస్థానంలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి నూతన సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకొని 29 లక్షల 18 వేల 1 8 6 రూపాయల పెండింగ్ పాత బకాయిలు విడుదల చేసినట్లు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి సోమవారం పేర్కొన్నారు.ఈ సందర్భంగా యనమాట్లాడుతూ..01/07/2019 నుండి30/06/2022 సంవత్సరం వరకు ఉన్న, డి ఎ అరియర్స్( కరువు బత్యం) విడుదల చేసినట్లు తెలిపారు. ఆలయ ఉద్యోగులు గత కొన్ని సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న బకాయిలు విడుదలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెండింగ్ పాత బకాయిలకు సంబంధించి, గతంలో కూడా ఆలయ ఉద్యోగులకు తాను పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత లక్షల రూపాయల్లో చెల్లించామని ఈవో గుర్తు చేశారు.



## నేడు ఉగాది పంచాంగ శ్రవణం...

**టీ మీడియా, ఏప్రిల్ 8, మహానంది:**

పుణ్యక్షేత్రంలో శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 8-00 గంటలకు శ్రీ కామేశ్వరిదేవి మహానందీశ్వరులకు ప్రత్యేక అభిషేకార్చనలు,తిరుమంజనసేవ నింబకుసుమ భక్షణ సమర్పణ చేసి, భక్తులకు ఉగాది పచ్చడి అందించబడునని ఆలయ వేద పండితులు రవిశంకర అవదాని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమంగళవారం సాయంత్రం5-00గంటలకు, ఆలయం లోపల అభిషేక మండపంలో, నూతన క్రోధి నామ సంవత్సర పంచాంగ పూజ,నవగ్రహ పూజానంతరం పంచాంగ శ్రవణం జరుపబడును అని తెలిపారు. ఈ పూజ కార్యక్రమాలలో భక్తులు విశేషంగా, మహానంది క్షేత్రానికి తరలి వచ్చి, శ్రీ కామేశ్వరి మహానందీశ్వరుల దివ్యానుగ్రహంతో సంవత్సరాన్ని ఆరంభించి, శుభములను సౌఖ్యాలను పొందగలరు అని కోరారు.